భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం రూరల్: రైతుల భూసమస్యల పరిష్కారానికి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేటలో మంగళవారం ఎమ్మెల్యే ఎలీజా భూ రీసర్వే ఆస్తి యాజమాన్య ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో తొలి విడతగా 51 గ్రామ పంచాయతీల్లో పైలట్ ప్రాజెక్టుగా గ్రామకంఠం రీ సర్వే ప్రారంభించారని, వీటిలో అక్కంపేట గ్రామ పంచాయతీ పైలట్ గ్రామంగా ఎంపిక చేశారని చెప్పారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ పారేపల్లి నాగేంద్రబాబు, ఉప సర్పంచ్ వింజమూరి కిరణ్ కిషోర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు పాల్గొన్నారు.

బాలికకు అంతుచిక్కని వ్యాధి

ద్వారకాతిరుమల: ఆడుతూ.. పాడుతూ సరదాగా గడపాల్సిన ఆ బాలిక రెండేళ్లుగా అంతుచిక్కని వ్యాధితో బాధపడుతోంది. ఆరు నెలలుగా కదలలేని దుస్థితిలో మంచం పట్టింది. వ్యాధి ఏమిటో నిర్ధారణ కాక, ఏం చేయాలో తెలియక ఆ బాలిక తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. బోరున విలపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. కూలి పనులు చేసుకొని జీవిస్తోన్న ద్వారకాతిరుమల మండలం సత్తాల పంచాయతీ సంద్రకుంటకు చెందిన కొత్తపల్లి గంగయ్య, సత్యవతి దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు సంతానం. కుమార్తె మనశ్విని (15) రెండేళ్లుగా అంతుచిక్కని వ్యాధితో బాధపడుతోంది. ఇప్పటికే చెన్నై, కోయంబత్తూర్, హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, తాడేపల్లిగూడెం తదితర పట్టణాల్లోని ఆస్పత్రుల్లో మనశ్విని చూపించినా వ్యాధి నిర్ధారణ కాలేదు. అవయవాలు చచ్చుబడి పోతోన్న తమ బిడ్డను కాపాడుకునేందుకు దాతలు సహకరించాలని. సెల్ నెంబర్ 96669 28734లో సంప్రదించాలని ఆమె తల్లిదండ్రులు కోరుతున్నారు.

త్యాగధనుల ఆశయాలను సాధిద్దాం

లింగపాలెం: దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ నూజివేటి జయశ్రీ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం కొణిజర్లలో వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు.మొక్కలు నాటారు. కార్యదర్శి ప్రవీణ్, ఉపసర్పంచ్ లక్కపాము శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

జంగారెడ్డిగూడెం రూరల్: చక్రదేవరపల్లిలో 25 మందిని అరెస్ట్ చేసి, రూ.35,883, కోళ్లు ఆరు, కోడి కత్తులు 20, ద్విచక్ర వాహనాలు 22, ఒక కారు, 26 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై దుర్గా మహేశ్వరరావు తెలిపారు. టెక్కినవారిగూడెంలో నలుగుర్ని అరెస్ట్ చేసి, రూ.1880 స్వాధీనం చేసుకున్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామానికి చెందిన మోటుపల్లి రాజు బుధవారం రూ.1,11,011 విరాళంగా అందజేశారు. కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

సీఎం జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం

- ఎమ్మెల్యే తెల్లంబాలరాజు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

బుట్టాయగూడెం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యపాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరు పాఠశాలలో, ఇప్పలపాడు సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో జాతీయ పతాకాన్ని బాలరాజు ఎగురవేశారు. పిన్సిపాల్ బి.అమృతకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో బాలరాజు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. విజేతలకు ఎమ్మెల్యే బాలరాజు, సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై వెంకన్న తదితరులు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరు రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీటీసీలు తెల్లం రమణ, ఏపీ గిరిజన కార్పొరేషన్ మెంబర్ తెల్లం చిన్నారావు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు రవ్వా నాగు, నాయకులు కణితి దుర్గారావు, తెల్లం దేవరాజు, ఎన్ఎస్‌వీ వెంకట్రావు, సతీష్, దినేష్, యాండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

● ఐటీడీఏ కేఆర్‌పురంలో పీఓ ఎం.సూర్యతేజ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ కారం శాంతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శారాశాంతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వెంకన్న, డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ మునీంద్రరావు, అన్ని సచివాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యారోహిణి విద్యార్థులు బుట్టాయగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

లింగపాలెం మండలంలో..

లింగపాలెం: స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్, తహసీలాదర్ కార్యాలయాల్లో ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి, ధర్మాజీగూడెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.చెన్నారావు, ధర్మాజీగూడెం, లింగపాలెం గ్రంథాలయాల్లో సర్పంచ్‌లు కొత్తూరి మానిక, తగరం హేమలత, శ్రీవిద్యా, అనన్య హైస్కూళ్లలో డైరెక్టర్లు సీహెచ్ రత్నాకర్, రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షుడు మునునూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం, తహసీల్దార్ మురళీకృష్ణ, ఏఓ మురళీకృష్ణ, ఎంఈఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎందరో త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

కుక్కునూరు: ఎందరో త్యాగమూర్తులు ప్రాణాలను ఫణంగాపెట్టి చేసిన పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, పోలీస్ స్టేషన్‌లో సీఐ సత్యనారాయణ, అటవీశాఖ కార్యాలయాల్లో రేంజర్లు శ్రీనివాస్, ఏడుకొండలు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చేబ్రోలు గీతావాణి పతాకావిష్కరణ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్నబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

ద్వారకాతిరుమల: మహాత్ముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపీపీ బొండాడ మోహిని అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మోహిని, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.సతీష్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై టి.సుధీర్, శ్రీవారి ఆలయం వద్ద ఈఈ డీవీ భాస్కర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, ఎంఈఓ పరసా వెంకట్రావు, డిప్యూటీ తహసీల్దార్ బి.దుర్గా మహాలక్ష్మి పాల్గొన్నారు.

చింతలపూడిలో..

చింతలపూడి: స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బి.రాంబాబు నాయక్, బాలికల హాస్టల్ వద్ద జెడ్పీటీసీ ఎం నీరజ సుధాకర్



బుట్టాయగూడెం: ఏకలవ్య మోడల్ స్కూల్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



జంగారెడ్డిగూడెం బోసుబొమ్మ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం



కొయ్యలగూడెంలోని ఏఎంసీ యార్డులో పతాక ఆవిష్కరణ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ శాంతకుమారి

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కృష్ణజ్యోతి, నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు, జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు, సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సాయి స్వరూప్ తమ కార్యాలయాల వద్ద, బోయగూడెంలో ఎస్సై కె.ప్రసాద్, యర్రంపల్లిలో సొసైటీ వద్ద అధ్యక్షుడు అలవాలబాబు, ప్రగడవరంలో సర్పంచ్ టి.భూపతి, వెంకటాద్రిగూడెంలో సర్పంచ్ ఆర్‌వీ రామారావు, చింతంపల్లిలో సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు, పోతునూరులో సొసైటీ చైర్మన్ కె.గోవర్ధనరెడ్డి, జామియ మస్జిద్ వద్ద అంజుమన్ ముహాఫిజుల్ ఇస్లాం కమిటీ అధ్యక్షుడు ఎస్‌డీ రహీమ్ (బాబు) జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రైవేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు 100 మీటర్ల జాతీయ పతాకంతో పాత బస్టాండ్ నుంచి ఫైర్‌స్టేషన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. లయన్స్ క్లబ్‌లో అజీమ్ ఛారిటీ నేతృత్వంలో లయన్స్ క్లబ్, టూవీలర్స్ ఫైనాన్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కల్పించామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జి.రాజేష్‌నాయుడు అన్నారు. ఈ శిబిరంలో 25 యూనిట్ల రక్తం సేకరించినట్టు చింతలపూడి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నిర్వాహకుడు రవి తెలిపార

కె.కోటలో..

కామవరపుకోట: స్వతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తడికలపూడి హైస్కూల్లో జెడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. పదో తరగతిలో మొదటి, రెండు స్థానా ల్లో నిలిచిన విద్యార్థులకు జెడ్పీటీసీ రమేష్ మెడల్స్ అందజేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం.జయబాబు, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎం.విజయబాబు, కామవరపుకోట పంచాయతీ వద్ద సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, ఈవోపీఆర్‌డీ జీడీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి ఎంపీడీఓ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి చైర్ పర్సన్ కీసరి సరితా రెడ్డి, ఎంఈఓ డి.సుబ్బారావు, మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు, ఈస్ట్ ఎడవల్లి సర్పంచ్ పొన్నాల అనిత, సర్పంచ్‌లు రాయంకుల తులసి, కొండపల్లి రజిని, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, మెడంకి పద్మాదేవి, పాలిమేట్ల ప్రశాంత్, సొసైటీ చైర్మన్ సాయన కనకరాజు, రాష్ట్ర ముదిరాజుల సంఘ డైరెక్టర్ చుక్కాళ్ల శ్రీనివాసరావు, ఎస్‌కే కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలు

కొయ్యలగూడెం: పంద్రాగస్టు వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ఏఎంసీ చైర్మన్ ఆరేటి శాంతకుమారి జెండా వందనం చేశారు. ఏఎంసీ సెక్రెటరీ పీవీవీఎస్ సుబ్బరాజు, వైస్ చైర్మన్ తాడిగడ రామకృష్ణ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఇరిగేషన్ డీఈ రవీంద్ర, సీహెచ్ భాస్కర రావు, ఏఓ చెన్నకేశవులు, తహసీల్దార్ పాశం నాగమణి తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. లైబ్రరీలో సర్పంచ్ ముప్పిడి విజయ్ కుమారి పతాకావిష్కరణ చేశారు. లైబ్రేరియన్ యు.రాముడు, లైబ్రరీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేకల అన్నవరం, ఎంపీటీసీ గంటల శ్రీను పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు జెండావందనం చేశారు. ఎంపీడీఓ ఆర్‌బీఎస్ లక్ష్మి పాల్గొన్నారు. గణేష్ సెంటర్లో ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై జీజే విష్ణువర్ధన్, వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

వేలేరుపాడులో..

వేలేరుపాడు: స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.ఎలీషా, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వాళ్ల లక్ష్మీదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై యు.లక్ష్మీనారాయణ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ ఎ.నాగేశ్వరావు, తాట్కూరుగొమ్ము సచివాలయంలో సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్ జెండా ఎగురవేశారు. రుద్రమకోట సచివాలయంలో సర్పంచ్ నాగంపల్లి స్వర్ణలత, వేలేరుపాడు, కొయిదా పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు అగత, మాధురి, డాన్‌బాస్కో పాఠశాలలో కరస్పాండెంట్ జీతన్ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, వైస్ ఎంపీపీలు మేడవరపు నాగశ్రీ, కేసగాని వెంకటటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొమ్మరాజు రాంబాబు, ఎస్‌కే షౌకత్ హుస్సేన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో..

పోలవరం రూరల్: పోలవరంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ కార్యాల యం వద్ద డీఎస్పీ ఎ.శ్రీనివాసులు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సుమతి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పోలవరం ప్రాజెక్టు ఈఈ కార్యాలయం వద్ద ఈఈ కె.వెంకటరమణ, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పాడుంపుష్ప, స్టేషన్ వద్ద ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ పతాకావిష్కరణ చేశారు. గూటాల, పోలవరం సొసైటీలు, కోండ్రుకోట పునరావాస కేంద్రం, పోలవరంలోని గాంధీ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, ఎంపీడీఓ జి.శ్రీను, సీఐ కె.విజయబాబు, నాయకులు జి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

టి.నరసాపురంలో..

టి.నరసాపురం: తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీ దారబోయిన లక్ష్మి, సహకార సంఘాల్లో చైర్‌పర్సన్‌లు, గ్రామ సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉప్పులూరి ప్రసాద్‌బాబు, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారిణి కల్పనారాణి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై కె.సతీష్ కుమార్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఎందరో త్యాగాల ఫలమే స్వాతంత్ర్యం

జంగారెడ్డిగూడెం: త్యాగధనులు అందించిన ఫలమే స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్యం, సమానత్వం కోసం కృషిచేస్తున్నారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, సచివాలయ కన్వీనర్ చలమాల శ్రీను, నాయకులు బత్తిన చిన్న పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఎలీజా జెండాను వందనం చేశారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, కమిషనర్ పి.భవానీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాధరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జెండా ఎగురవేశారు. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఐసీడీఎస్ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ ఎం.ధనుంజయుడు జెండా వందనం చేశారు. వర్జీనియా వేలం కేంద్రం-1 వద్ద నీట్, ఇంటర్మీడియేట్‌లో స్టేట్ ర్యాంకులు సాధించిన బాకి నిహారిక, పారేపల్లి వెంకట సాయి నాగలక్ష్మిలను సత్కరించారు. జెడ్పీ బాలుర్ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ, బోసుబొమ్మ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా పాల్గొన్నారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కె.మోహనచంద్రకు బంగారు పథకం, మట్టపర్తి చరణ్‌సాయి, దుండి రాజేష్‌లకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.



జెండా వందనం చేస్తున్న సాయిబాల పద్మ

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరం పీహెచ్‌సీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీ కొదమ జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీనివాసపురంలో పోల్నాటి సూర్యచంద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పోల్నాటి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి ఆవిష్కరించారు. పుట్లగట్లగూడెంలో మాజీ మిలటరీ పి.నాగేశ్వరరావును వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు హరిబాబు, తదితరులు సత్కరించారు.

రక్త పింజరి పట్టివేత

కొయ్యలగూడెం: మండలంలోని రాజవరంలో రక్త పింజరి పామును పట్టినట్లు జంగారెడ్డిగూడెంకి చెందిన స్నేక్ సేవియర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ చదలవాడ క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని ఉద్దగిరి శ్రీను అనే రైతుకు చెందిన ఇంట్లోకి మూడు అడుగుల పొడపాము(రక్త పింజర) ప్రవేశించడంతో క్రాంతి దానిని పట్టి సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు. రక్తపింజరి విషం అత్యంత ప్రమాదపూరితమైనదని క్రాంతి పేర్కొన్నారు.



రాజవరంలో పట్టుకున్న రక్త పింజరి పాముతో క్రాంతి